# 14/06/2022
# 10:30 AM – 05:00 PM
# FACULTY DEVELOPMENT PROGRAMME
# on
# ACCREDITATION AND QUALITY ENHANCEMENT OF HEIs




## Resource Persons:

**Joint Director - Dr.DSR Rajender Singh, Mobile No-9948121726**

**Assists the Commissioner of Collegiate Education and supervises the work of personnel and functionaries under his/her control along with conducting enquiries and inspections. Attends the work assigned by the CCE. One of the Senior Joint Directors in the Head Office is nominated as Ex-officio RJD for City Cadre. (i.e. twin cities of Hyderabad, Secunderabad and R.R.Dist.)**

**Dr.D.Tiruvengala Chary, I/C AGO, Mobile No.9848784977**

Assists the Commissioner in all Academic matters of the Department such as introduction of Restructured Courses, Assessment of workload in the colleges, Analysis of the Results,

Monitoring of Academic Affairs of the colleges and computerization of data of the department. He is assisted by Lecturers in discharging his duty.









**NUMBER OF PARTICIPANTS: 88**




# మెరుగైన విద్యకు దీటైన ప్రమాణాలు

ఖమ్మం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఖమ్మం నగరంలోని ఎస్‌ఆర్‌అండ్‌బీజీఎన్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెరుగైన విద్యకు దీటైన ప్రమాణాలున్నాయని రాష్ట్ర కళాశాల విద్య జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాజేందర్‌సింగ్ అన్నారు. మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. కళాశాలను అన్ని రంగాల్లోనూ ఉన్నతంగా తీర్చిదిద్దటంపై హర్షం వ్యక్తం చేశారు. న్యాక్ గ్రేడ్ సాధించే క్రమంలో ఉన్నత విద్య కోసం ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అకడమిక్ గైడెన్స్ ఆఫీసర్ డాక్టర్ డీటీ చారి, ప్రిన్సిపల్ డాక్టర్ మహ్మద్ జకీరుల్లా, వైస్ ప్రిన్సిపల్ కేఎస్ఎస్ రత్నప్రసాద్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ రామసత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం అటానమస్ కళాశాలలో

# మెరుగైన విద్యకు దీటైన ప్రమాణాలు





ప్రజాపక్షం/ ఖమ్మం సిటీ : ఖమ్మం అటానమస్ కళాశాలలో మెరుగైన విద్యకు దీటైన ప్రమాణాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలంగాణ రాష్ట్రం కళాశాల విద్య జాయింట్ డైరెక్టర్ డా॥ రాజేంద్రసింగ్, అకాడమిక్ గైడెన్స్ అధికారి డా॥ డిటి చారి తెలిపారు. మంగళవారం నగరంలోని ఎస్ఆర్అండ్బిజిఎన్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఖమ్మంజిల్లాలో సుమారు 3,500 మంది విద్యార్థులకు దీటైన ప్రమాణాలతో కూడుకున్న మెరుగైన విద్యను అందిస్తూ అన్ని రంగాల్లో ఉన్నతంగా తీర్చిదిద్దుతున్నారని వారు ప్రశంసించారు. మంచి నాక్ గ్రేడ్ సాధించే క్రమంలో ఉన్నత విద్య కోసం తెలంగాణ ప్రభుత్వం కమిషనర్ అందిస్తున్న అన్ని ప్రోత్సాహకాలను పూర్తి స్థాయిలో వినియోగించుకుంటూ ప్రగతి పథంలో ముందుకు సాగిపోయేలా విద్యార్థులను తీర్చిదిద్దుతున్న తీరులో నాణ్యమైన ప్రమాణాలు ప్రభుత్వ కళాశాల కలిగి ఉందని అభినందించారు. పోటీ ప్రపంచంలో అహర్నిశ కృషితో ఉద్యోగ, ఉపాధి సాధన వైపు విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడమే తెలంగాణ ప్రభుత్వ కమిషనర్ ఆకాంక్ష అని వారు సూచించారు. విద్యా బోధనలో విద్యార్థులను కూడా భాగస్వాములను చేసుకుని అనేకమైన నైపుణ్యాలను పెంపొందిస్తూ ప్రయోజకులను చేయడానికి స్థానికంగా లభించే అవసరమైన అన్ని వసతులను వినియోగించుకోవాలన్నారు. ఎందరినో గొప్పవారిగా తీర్చిదిద్దిన ఈ కళాశాల మెరుగైన నాక్ గ్రేడ్ పొందడంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులతో పాటు విద్యార్థుల పాత్ర దోహదం చేస్తుందని తెలిపారు. ఇందుకు తగినవిధంగా అందరూ సంసిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా॥ మహ్మద్ జాకీరుల్లా, వైస్ ప్రిన్సిపాల్ కెఎస్ఎస్ రత్నప్రసాద్, ఐక్యూఏసి కో ఆర్డినేటర్ డా॥ రామ సత్యవతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఉపాధి అవకాశాలు దక్కేలా తీర్చిదిద్దాలి



**మాట్లాడుతున్న కళాశాల విద్య జేడీ రాజేందర్‌సింగ్**

ఖమ్మంసహకారనగర్: ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యనందిస్తూనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కించుకునేలా తీర్చిదిద్దాలని కళాశాల విద్యా జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాజేందర్ సింగ్ సూచించారు. నగరంలోని ఎస్‌ఆర్‌అండ్‌బీ జీఎన్‌ఆర్ డిగ్రీ కళాశాలను మంగళవారం సందర్శించిన ఆయన మాట్లాడారు. నాక్ గ్రేడ్ సాధించే క్రమంలో విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు మరింత కృషి చేయాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మహ్మద్ జకీరుల్లా, వైస్ ప్రిన్సిపాల్ రత్న ప్రసాద్, రమసత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌ఆర్‌బీజీఎన్‌ఆర్ కళాశాలను సందర్శించిన ఆర్జేడీ



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్జేడీ

ఖమ్మం ఎడ్యుకేషన్, జూన్ 14 : నగరంలోని ఎస్‌ఆర్ అండ్ బీజీఎన్‌ఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాలను మంగళవారం కళాశాల విద్య జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాజేంద్రసింగ్, అకడమిక్ గైడెన్స్ అధికారి డీటీ చారి సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులతో సమావేశం నిర్వహించారు. ఉద్యోగ–ఉపాధి సాధన వైపు విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, అనేక నైపుణ్యాలను పెంపొందిస్తూ ప్రయోజకులను చేయాలని సూచించారు. సమావేశంలో ప్రిన్సిపాల్ జాకీరుల్లా, రత్నప్రసాద్, రామ సత్యవతి, అధ్యాపకులు పాల్గొన్నారు.